# 8

# నాయందు నిలిచియుండుడి

## (యోహాను 15)

*“నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకేది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును. మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమపరచబడును; ఇందువలన మీరు నాకు శిష్యులగుదురు. తండ్రి నన్ను ఏలాగు ప్రేమించెనో నేనును మిమ్మును ఆలాగు ప్రేమించితిని; నా ప్రేమయందు నిలిచియుండుడి. నేను తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నా ప్రేమయందు నిలిచియుందురు. మీయందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను” (7-11 వచనాలు).*

యేసు క్రీస్తునందు నిలిచియుండు క్రొత్త నిబంధన గొప్ప వాక్యభాగములలో యోహాను సువార్త 15:7-11 ఒకటి. ఈ వాక్యభాగము ప్రభువు గురువారపు సాయంకాలము ఆయనను సిలువవేయుటకు ముందు అపొస్తలులతో సంభాషించిన భాగమునకు సంబంధించినది. ఆయన వారికి ముందు ఉన్న బాధకరమైన భవిష్యత్తుకు సంబంధించి వారిని ఓదార్చుచున్నప్పుడు, ఆయన యందు నిలిచియుండమని వారికి ఆజ్ఞాపించాడు “ఆయన యందు” అను పదము వారికి ఆయన చేసిన బోధలను సూచిస్తుంది, ఆయన వారికి తెచ్చిన స్థితిని, ఆయన వారికి పంచిన ప్రేమ వాతవరణము, మరియు ఆయన మాత్రమే వారికి ఇవ్వగల బలమును ఆ పదము సూచిస్తుంది.

ఈ ప్రోత్సహము ద్రాక్షావల్లి మరియు తీగెలను అనుసరించిన సాదృశ్యమును యేసు అప్పడే ఉపయోగించాడు (15:1-5). అపొస్తలులకు ఆయన ఇలా చెప్పాడా, “నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో ఆలాగే నాయందు నిలిచియుంటేనే కాని మీరును ఫలింపరు” (15:4). ద్రాక్షావల్లిలో లేని ఏ తీగెయు ఫలింపదు, మరియు యేసులో ఉండని అపొస్తలులకు కూడా ఏ విధమైన ఆత్మీయ జీవితము ఉండదు. ఆయన తండ్రి వ్యవసాయకుడు, ద్రాక్షాతోటకు ఒకే యజమాని. యేసు ద్రాక్షావల్లి, మరియు ఆయన అపొస్తలులు మరియు శిష్యులు తీగెలైయున్నారు. పరిశుద్ధాత్మ నడిపించుట ద్వారా మనము (కొమ్మలము) తీగెలము కాగలమనే అర్థము ద్వారా మనము ముగించగలము.

అపొస్తలులు ఆయనకు విధేయులగుటకు యేసు కారణములను పట్టిక చేస్తున్నాట్లుగా ఈ వాక్యభాగము కొనసాగుచున్నట్లున్నది. “ఇక్కడ ఎందుకు,” పర్యావసానముగా ఆయన వారికి ఇలా చెప్పాడు, “ఎవరైనా, ఏ పరిస్థితియైన, లేదా ఏ దుఃఖమునైనా నాయందు నిలిచియుండకుండ ఆటంకపరచే వాటిని మీరు అనుమతించవద్దు. లక్ష్యము లేని ఎలాంటి తీవ్రమైన వ్యతిరేకమైన అలలైనా, నన్ను పట్టుకొని నాలో జీవించుడి.” ఆయనయందుండుటకు సత్యమును మనకొరకు గట్టిగా పట్టుకొనుటకునూ ఈ ప్రేరణలను ఆయన వారికి అందించాడు.

యేసు వారికి ఏమని చెప్పాడు?

## "ప్రార్థన యొక్క విశేషాధికారమును అనుభవించు"

"నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును" (15:7).

*"ఎవరు నాయందు నిలిచియుందురో వారు విశేషాధికారమైన ప్రార్థనను కల్గియుంటారు"* వాస్తవముగా ప్రార్థన చేయగల వాడే యేసునందు నిలిచియున్నవాడు, నిజమైన ప్రార్థన యేసు నామమును, మరియు అధికారమును, మరియు యేసు మనస్తత్వం కలిగి ప్రార్థించుటయే.

ఎవరు నిరంతరముగా ఆయనతో నిబంధన సంబంధము కల్గియుంటారో వారికి ప్రార్థన విశేషాధికారముగలదైయున్నది. క్రైస్తవులుగా, ఆయన వాక్యములో మనము నిలిచియుంటాము లేదా జీవిస్తాము. ఆయన మాటలకు మన విధేయత మనలో ఆయన మాటలను ఉండనిచ్చే స్థాయికి ఎదుగుతుంది. మనము ఎప్పుడైతే వాస్తవముగా విధేయులమౌతామో, యేసు బోధలతో మనము ఏకమౌతాము. ఆయన మాటలు మన మనస్సులు నిండుటవలన అక్షరార్థముగా ఆయన ఆలోచనలతో ఆలోచిస్తాము.

ఆయనలో నిలిచియున్నవారికి యేసు, ఆయన శక్తిని, అధికారమును మరియు ఆయన నామమును ఇస్తాడు. "మీ అవసరతలను, కోరికలను లేదా మీకు కావలసినవాటిని," "నేను తండ్రి యొద్దకు వాటిని తీసికువెళ్ళతాను" అని ఆయన చెప్పాడు. ఆయనయందు నిలిచియున్నవారు ఈ విధముగా గౌరవించబడతారు ఎందుకనగా నిరంతరము ఆయన చిత్తముకొరకు ఎదురుచూసే శిష్యుల శ్రేష్ఠమైన యిష్టములకొరకు నిరంతరము ఆయన ఎదురుచూస్తూ ఉంటాడు.

## బహుగా ఫలించుడి

*"మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమపరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు"* (15:8).

*"ఎవరు నాయందు నిలిచియుందురో వారు బహుగా ఫలింపగలరు"* యేసు క్రీస్తుద్వారా మాత్రమే మనము ఆత్మీయ జీవమును, దైవజ్ఞానమును, మరియు నిజమైన శిష్యులు ఫలించునట్టి ఫలములను ఫలించుటకు స్వచ్ఛమైన సూక్ష్మబుద్ధిని కల్గియుంటాము.

"ఫలము" (*karpos*) అను పదము సాధారణ పదము, ఒక శిష్యుడు దేవుని మరియు క్రీస్తు చిత్తమును నెరవేర్చుటవలన జీవించే హితకరమైన మరియు విజయవంతమైన జీవితాన్ని ఈ పదము సూచిస్తుంది. అతనిలో ఉన్న వాక్యము అతని జీవితములో చర్యలలో మరియు మాటలలో ప్రతిబింబిస్తుంది. కట్టె మండి, మంటను ప్రసరించును. ఆలాగే క్రీస్తు యొక్క శిష్యులు కూడ: అతడు యేసులో జీవిస్తాడు, యేసు వానిలో నివసిస్తాడు. క్రీస్తు హృదయములోని మరియు జీవితములోని ఆశ్చర్యకరమైన విషయాలన్నీ శిష్యులలోనికి ప్రవేశించి అతడు లోకములో క్రీస్తు పనిని కొనసాగించునప్పుడు అతని ద్వారా ప్రవహించును.

## “తండ్రిని మహిమపరచు”

*“మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమపరచబడును ...”* (15:8).

*“నాయందు నిలిచియుండు వారు ఫలించి తండ్రిని మహిమపరుచుతారు.”* తన కుమారుని పంపిన ఉద్దేశము నెరవేర్చబడుచున్నప్పుడు దేవునికి మహిమ వస్తుంది. ఏది ఏమైనప్పటికి శిష్యుడు యేసులోనికి వచ్చి ఆయనను వెంబడించి ఆయన మనస్సుతో ఆలోచించి, ప్రదర్శించినప్పుడు ఆ ఉద్దేశము కార్యరూపము దాల్చును మరియు నెరవెర్చబడును.

దేవుని గొప్ప ప్రణాళిక, నిర్మలమైన ప్రేమ, మరియు తండ్రి అనుగ్రహించు సమృద్ధిగల జీవితము భూమిమీద జీవించే ప్రతివారిలో ప్రకాశించునప్పుడు దేవుని నిత్య ఉద్దేశము నెరవేర్చబడుతుంది. శిష్యుల పనులు యేసు సంతకమును ప్రతిబింబించే అందమైన దీపమువలె మరియు దేవుని ఆశ్చర్యమైన మహిమవలె ఉంటాయి.

## “నా నిజమైన శిష్యులుగా ఉండుడి”

*“మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమపరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు”* (15:8).

*“నాయందు నిలిచియుండువారే నా నిజమైన శిష్యులు.”* శిష్యరికము సభ్యత్వపు కార్డు లేదా “నేను చెందియున్నాను అనే బ్యాడ్జి పెట్టుకొనుట కంటె” ఎక్కువైనది; అది కేవలము స్థిరముగా చెప్పుటకంటె ఎక్కువైనది. శిష్యరికము ఒక ప్రాథమిక సత్యానికి వస్తుంది. శిష్యులుగా, మనలను మనము ఇలా అడుగుకోవాలి, “నేను యేసులో ఉన్నానా? లేదా?” మనము ఈ ములావాక్యమును ఉపయోగించుకొనగలము: నేను ఆయనలో జీవించుచుంటే అయనద్వారా, మరియు ఆయనకొరకు జీవించుచుంటే ఆయనలో ఫలించే ఒకే ఒక ఫలము నేను ఫలిస్తే అప్పుడు మరియు ఇప్పుడు మాత్రమే – నేను యేసు యొక్క నిజమైన శిష్యుడను!

## “నా ప్రేమయందు నిలిచియుండుడి”

*“తండ్రి నన్ను ఏలాగు ప్రేమించెనో నేనును మిమ్మును ఆలాగు ప్రేమించితిని; నా ప్రేమయందు నిలిచియుండుడి. నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నా ప్రేమయందు నిలిచియుందురు”* (15:9, 10).

*“ఎవరు నాయందు నిలిచియుందురో వారు నా ప్రేమయందు నిలిచియుందురు.”* యేసు ప్రేమ మనకు అనుగ్రహింపబడి ఆయన ఉన్నతమైన ఎల్లలలో జీవితపు స్థాయిని మరియు మనకు దీవెనలు అనుగ్రహించుచున్నవి.

భూసంబంధమైన తండ్రి తన కుమారులను గాఢముగా ప్రేమించును మరియు ప్రతివానికి మంచి తరుణములను మంచి జీవితమును ఇచ్చుటకు మరియు అర్థవంతమైన జీవితమునిచ్చుటకు అపరిమితముగా పని చేయును. ఈ తరుణముల వలన ఆయన పిల్లలు మేలుపొందినప్పుడు కృతజ్ఞతాభావముతో మరియు నిరీక్షణతో వాటిని వెంబడిస్తారు,

వారు తండ్రి ప్రేమలో నడుచుచున్నారు. యేసులో నిలిచియుండుట అనగా ఆయన ప్రేమ మనకొరకు ఆశించిన ప్రకారము ఆయన కాలితోవలో నడచుట. ఆయన శిష్యులు ఎప్పుడు వారికి బోధించిన వాటియందు నిలిచియుంటారో, వారికిచ్చిన మంచి జీవితమును వెదకి జీవిస్తారో అప్పుడు వారు యేసును ప్రేమించినవారుగా ఉంటారు. యేసు ఆజ్ఞలను మనం గైకొనుటవలన, ఆయన తన తండ్రి ఆజ్ఞలను గైకొనుటవలన ఆయన తన తండ్రి ప్రేమలో ఉన్నట్లు, మనము ఆయన ప్రేమలో ఉంటాము.

### "సంతోషము యొక్క పరిపూర్ణితను ఎరుగు"

*"మీయందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలననియు ఈ సంగతలు మీతో చెప్పుచున్నాను"* (15:11).

*"నాయందు నిలిచియున్నవారు సంతోషము యొక్క పరిపూర్ణతను తెలుసుకుంటారు."* యేసు ఆయన అపొస్తలులకు మరియు మనకు తెచ్చిన సంతోషము మనము ఆయనలో నిలిచి ఉన్నప్పుడు మాత్రమే పరిపూర్ణము కాగలదు. యేసు కేవలము ఈ సంతోషము మాత్రమే కాదు, అది పెరుగుటకు తగిన పరిస్థితులను కూడ అనుగ్రహిస్తాడు. మనము ఆయనలో జీవిస్తున్నప్పుడు, ఆయన దైవ దీవెనలు, చుట్టు కమ్మియున్నప్పుడు, ఆయన పరలోక వాగ్దానములు తెస్తాడని మరియు అభయము ఇవ్వబడుతుందని ఆయన మనకు ఆదరణను కలుగజేస్తాడు అని ఆయన అమితమైన శక్తి మనకు తెలుపుతుంది. ఆయన వాగ్దానములు వాస్తవమని మనము తెలుసుకుంటాము మరియు ఆయన శక్తి ఎల్లప్పుడు మనలో పని చేస్తుంది, మనము ఆయనలో నడుస్తున్నకొద్ది సంతోషముతో దీవించబడతాము.

### ముగింపు

"నాయందు నిలిచియుండుడి" అనే యేసు వాక్యమును ఎక్కువగా నొక్కి చెప్పవలసిన అవసరం లేదు. ఆయన నొక్కి చెప్పుటవలన దానికి ఎంత ప్రాముఖ్యత ఉందో మనము తెలుసుకుంటాము. ఈ వాక్య భాగము మూడు పదములు కల్గియుండి మనము తెలుసుకొని మరియు చేయవలసిన సమస్తము దానిలో ఉన్నది. అది చెప్పడానికి సాధారణమైనది, అయినప్పటికీ ఆయన కుమారుని అనుసరింప కోరేవారికి తండ్రి యొక్క శాశ్వత ప్రణాళిక పరిధి దానిలో చేర్చబడినది. యేసునందు నిలిచియుండుట కంటే గొప్పదైనది ఏదియు ఎవరూ చేయలేరు, మరియు ఆయనయందు నిలిచియుండుట కంటె తక్కువ ఏదియు చేయలేరు. ఈ తాళపు చెవి వంటి వాక్యము యేసు మనకు ఇచ్చిన చివరి హెచ్చరికలలో ఒకటి, మరియు మనము ఎన్నటికిని దానిని మరచిపోకూడదు.

*"కాబట్టి చిన్నపిల్లలారా, ఆయన ప్రత్యక్ష మగునప్పుడు ఆయన రాకడయందు మనము ఆయన యెదుట సిగ్గుపడక ధైర్యము కలిగి యుండునట్లు మీరాయనయందు నిలిచియుండుడి" (1 యోహాను 2:28).*

*"ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచియుండును, ఆయన వానియందు నిలిచియుండును; ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మ మూలముగా తెలుసుకొనుచున్నాము" (1 యోహాను 3:24).*